## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక



తెలంగాణ - శ్రీ ప్రస్థానం

Call : 8522022029, 9491628386



కర్నూలు సంపుటి : 04 సంచిక : 14 | శనివారం 27-04-2024 | పేజీలు :04 | వెల:రూ.2.00


# ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం



పాట్నా,ఏప్రిల్ 26: ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల

## సుప్రీం తీర్పుపై ప్రధాని మోడీ వెల్లడి

హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు.రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామ్యాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు ఆలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్‌ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది' అని ప్రధాని అన్నారు.ఆ।రెతి: వీవీప్యాట్లపై పిటిషన్లను కొట్టేసిన సుప్రీం కోర్టు.. వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించవద్దని హితవుకర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. కర్ణాటకలో ఓబీసీ కమ్యూనిటీని కాంగ్రెస్ వంచించిందని, ఓబీసీ జాబితాలో ఆర్థిక స్థోమతతో నిమిత్తం లేకుండా ముస్లింలను చేర్చిందని అన్నారు. దీంతో ప్రస్తుతం ఓబీసీల వాటాలోని 27 శాతం రిజర్వేషన్ ముస్లింల ఖాతాలోకి వెళ్లిపోయిందన్నారు. బీహార్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పద్ధతి అమలు చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మోదీ ఆరోపించారు.

# హరీశ్‌రావుకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్: మోసం చేయాలనుకునే ప్రతీ సారి హరీశ్‌రావుకు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన సోషల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, హరీశ్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం.ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా?. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటుండు.. రాజీనామా లేఖ అలా ఉండదు.. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారు" అని ఎద్దేవా చేశారు.స్పీకర్ ఫార్మాట్ లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదు. హరీశ్ తెలివి ప్రదర్శిస్తున్నారు.. ఆయన తెలివి మోకాళ్లలో కాదు.. అరికాళ్లలోకి జారినట్టుంది.. హరీశ్..ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను కచ్చితంగా స్వీకరిస్తున్నాం.. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం.. నీ రాజీనామా రెడీగా పెట్టుకో" అంటూ రేవంత్ సవాల్ విసిరారు.మరోసారి రాజీనామా లేఖ పేరుతో హరీశ్‌రావు డ్రామాలు చేస్తున్నారంటూ మంత్రి కోమటిరెడ్డి



వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. హరీశ్ బీఆర్ఎస్‌లో ఉద్యోగి మాత్రమే. ఆగస్టు 15లోపు 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పటికే 5 గ్యారెంటీలు అమలు చేశాం. హరీశ్‌రావుకు పర్సనాలిటీ పెరిగింది కానీ.. బుర్ర మాత్రం పెరగలేదు. నీ దగ్గరకు పని కోసం వస్తే మంత్రిగా ఒక్క పని చేయకలేకపోయావు. రాజీనామా పేరుతో మళ్లీ హరీశ్‌రావు జోకర్ అయ్యాడు. బీఆర్ఎస్ పార్టీనే మోసాల పార్టీ, అవినీతి పార్టీ" అంటూ మంత్రి కోమటిరెడ్డి దుయ్యబట్టారు. హరీశ్‌రావుది దొంగ రాజీనామా. మీరు దొంగ దీక్షలు చేసినట్లు ఇప్పుడు చేస్తే నడవదు.ఇవాళ మళ్లీ మోసం చేయానికి వచ్చిండు.. నువ్వు డ్రామాలు ఆడితే ప్రజలు పట్టించుకోరు.. నువ్వు కేసీఆర్ కింద గులాం గిరి చేయాలి తప్ప నిన్ను ఎవరు పట్టించుకోరు.. 20 ఎండ్ల కింద 76 వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దమ్ముంటే మెదక్‌లో డిపాజిట్ తెచ్చుకో.. బీఆర్ఎస్ పార్టీ జూన్ 4 నుంచి దుకాణం బంద్ అవుతుంది. కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేశారా?. తెలంగాణా వస్తే దళిత ముఖ్యమంత్రి చేస్తా.. లేకుంటే నా మెడ మీద తలకాయ ఉండదు అన్నాడు.. నువ్వు తీసుకోలేదు తలకాయ మమ్మల్ని తీయమంటావా? లేకుంటే దళితులను తీయమంటావా?" అంటూ కోమటిరెడ్డి ధ్వజమెత్తారు.

# బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ: సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై విరుచుకుపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనేది బిజెపి విధానమని సిఎం ఆరోపించారు. ఆనాడు బ్రిటీషర్లు సూరత్ చేరుకుని క్రమంగా దేశమంతా ఆక్రమించుకున్నారని, ఇప్పుడు సూరత్ వ్యాపారులు దేశాన్ని ఆక్రమిస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అంటే బ్రిటీష్ జనతా పార్టీ అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బ్రిటీష్ వాళ్ల వలే బిజెపి వాళ్లకు కూడా రిజర్వేషన్లు నచ్చవన్నారు. నేను ఉంటే తన కుట్రలు సాగవని కెసిఆర్, కెటిఆర్ భావిస్తున్నారని పేర్కొన్నారు.బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను ఎంపి ఎన్నికల్లో మరోసారి తిప్పికొట్టాలని ప్రజలను సిఎం పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సైనికులు మరోసారి అవిశ్రాంతంగా పోరాడాలని రేవంత్ రెడ్డి కోరారు. కార్పొరేట్ కంపెనీల కుట్రలో భాగంగా రిజర్వేషన్లు రద్దు చేయాలని బిజెపి భావిస్తోందన్నారు. ఇప్పటికే రూ. 60లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ సంస్థలను మోడీ అమ్మేశారని ఆయన ఆరోపించారు. 13 మంది ప్రధానులు చేసిన అప్పుకంటే రెట్టింపు అప్పు నరేంద్ర మోడీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత అప్పు ఎందుకు చేశారని అడిగితే 'అయోధ్యలో గుడిలో కట్టానని అంటారు.. 'జైశ్రీరామ్ అంటారు' అని ఆయన వెల్లడించారు. కెసిఆర్ కూడా ఎందుకు ఇంత అప్పు చేశారని అడిగితే 'జై తెలంగాణ' అన్నారు అని గుర్తుచేశారు. ఇన్నాళ్లు బిజెపి వాళ్లు రాముడి ముసుగు వేసుకుని రాజకీయం చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు

## ఇవిఎంలపై ఏడుపు ఆపి దేశానికి క్షమాపణ చెప్పండి
## ప్రతిపక్షాలకు ప్రధాని మోడీ డిమాండ్



పాట్నా: ఇవిఎంల ద్వారా వేసే ఓటును ఓటర్ వెరిఫైయబుల్ ఆడిట్ ట్రెయిల్(వివిప్యాట్)తో క్రాస్ చెక్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడం ప్రతిపక్షాలకు చెంపపెట్టని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఇందుకు గాను ప్రతిపక్షాలు దేశానికి క్షమాపణ చెప్పాలని కూడా ప్రధాని డిమాండ్ చేశారు. బీహార్‌లోని అరారియాలో శుక్రవారం ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగిస్తూ మన ప్రజాస్వామ్యానికి నేడు ఒక సుదినమని అన్నారు. ఇవిఎంల మీద ఏడ్చే ప్రతిపక్షాల మొహంపైన సుప్రీంకోర్టు చెంపదెబ్బ కొట్టిందని ఆయన చెప్పారు.మన ప్రజాస్వామ్యాన్ని, మన ఎన్నికల ప్రక్రియను ప్రపంచమంతా శ్లాఘిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం తమ రాజకీయ ప్రయోజనాల కోసం అప్రతిష్ట పాల్జేస్తున్నాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోపై మరోసారి ధ్వజమెత్తుతూ ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఓబిసిల హక్కులను లాక్కునేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని మోడీ ఆరోపించారు. తాను ఈ విషయాన్ని ఎంతో బాధ్యతతో చెబుతున్నానని ఆయన అన్నారు. భారత్‌లో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండకూడదని బాబా సాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పారని, కాని కాంగ్రెస్ మాత్రం మతపరమైన రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కర్నాటక తరహా రిజర్వేషన్ల విధానాన్ని దేశమంతటా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. ఓబిసి వర్గానికి ద్రోహం చేస్తూ ఆర్థికపరమైన స్థితిగతులకు అతీతంగా కర్నాటకలోని ముస్లింలందరినీ ఓబిసి జాబితాలో చేర్చిందని ఆయన ఆరోపించారు. బీహార్‌లోని ఆర్‌జెడి-కాంగ్రెస్ కూటమిపై మండిపడుతూ వారికి భబూరతదేశ రాజ్యాంగమంటే ఏమాత్రం లెక్కలేదని ఆరోపించారు. దశాబ్దాలుగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా అడ్డుకున్నారని ఆయన చెప్పారు. ఇప్పుడు పేదలు, నిజాయితీపరులైన ఓటర్లకు ఇవిఎం బలం లభించడంతో ఇవిఎంల వదిలించుకోవడానికి ఆ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆయన చెప్పారు.

# కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

## ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ జారీ చేయలేదు
## ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం
## ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్
## వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు.

# మోదీ సర్కార్‌లో బడా పారిశ్రామికవేత్తలే బాగుపడ్డారు : రాహుల్ గాంధీ

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఎన్నికల ప్రచార సభల్లో ఉద్వేగానికి లోనవుతున్నారని, ఆయన వేదికపైనే కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. గత పదేండ్లుగా ప్రధాని మోదీ పేదల సొమ్మును వారి నుంచి లాగేసుకుంటున్నారని ఆరోపించారు. కర్నాటకలోని బీజాపూర్‌లో శుక్రవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ దేశంలో 70 కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు.దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ధరల మంటను నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ బిలియనీర్లకు నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందచేస్తామని భరోసా కల్పించారు.కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలన్నింటినీ అమలు చేసిందని అందుకే రాష్ట్ర ప్రజలు అధిక ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ కేవలం కొద్దిమందిని బిలియనీర్లను చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది ప్రజలను లక్షాధికారులుగా తయారుచేస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండో దశలో భాగంగా ఇవాళ కర్నాటకలోని 14 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది.

# గన్ పార్క్ దగ్గర ఉద్రిక్తత..

## రాజీనామా లేఖతో హరీశ్



హైదరాబాద్: రైతు రుణమాఫీపై తెలంగాణ రాజకీయం వేడెక్కింది. మాజీ మంత్రి హరీష్‌రావు, సీఎం రేవంత్ మధ్య సవాళ్లు.. ప్రతి సవాళ్ల మాటల యుద్ధం సాగుతోంది.రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని సిద్ధంగా ఉండాలంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రాజీనామా లేఖతో గన్‌పార్క్‌కు చేరుకున్నారు. దీంతో గన్ పార్క్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. హరీష్‌రావు సవాల్‌తో పోలీసులు భారీగా మోహరించారు. గన్‌పార్క్ వద్ద అనుమతి లేదని పోలీసులు అంటున్నారు.గన్ పార్క్ అమరుల స్తూపం వద్ద నివాళులర్పించిన హరీష్ రావు.. మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. ఆయనకు రావడానికి మొహమాటంగా ఉంటే పీఏతోనైనా స్టాఫ్‌తోనైనా రాజీనామా లేఖను పంపించాలన్నారు. జర్నలిస్టుల సాక్షిగా.. మేధావుల చేతిలో రాజీనామా లేఖను పెడుతున్నానన్నారు."ఆగస్టు 15బిష్త్ర లోగా ఏకకాలంలో రుణమాఫీ చేయాలి. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ఇప్పటికే మోసం చేసింది. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పింది. సోనియమ్మ మాట అంటూ రేవంత్ రెడ్డి ప్రజలను ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేశారు.

# ఉమ్మడి పౌరస్మృతి అమలు మోదీ గ్యారెంటీ : అమిత్ షా

గున: ఉమ్మడి పౌర స్మృతి ప్రధాని మోదీ ఇచ్చిన గ్యారెంటీ అని, కేంద్రంలోని బీజేపీ సర్కారు దాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత చట్టాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని గున లోక్‌సభ స్థానంకు చెందిన అశోక్‌నగర్ జిల్లాలోని పిప్రాయి ఏరియాలో జరిగిన సభలో షా మాట్లాడారు. ఈ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా పోటీపడుతున్నారు. తన ప్రసంగంలో రాహుల్‌ను ఆయన టార్గెట్ చేశారు. ప్రజల్ని మభ్యపెట్టేందుకు రాహుల్ బాబా ఏదైనా చేస్తారని, కానీ వ్యక్తిగత చట్టాలను బీజేపీ ఆమోదించబోదన్నారు. ఇది తాను చేస్తున్న ప్రామిస్ అని, ఇది మోదీ గ్యారెంటీ అని కూడా అన్నారు.



ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేసినట్లే దేశవ్యాప్తంగా యూసీసీని అమలు చేయనున్నట్లు షా తెలిపారు. దేశంలో నక్సలిజం, ఉగ్రవాదాన్ని మోదీ సర్కారు అణిచివేసిందన్నారు.

# శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

## వారసత్వ దుమారం....

వారసత్వ పన్ను విధానం.. అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో అమలులో ఉన్న దీనిని తాము అధికారంలోకి వస్తే భారత్‌లో అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకుడు, ఆ పార్టీ ఇండియన్ ఓవర్‌సీస్ చైర్మన్, సోనియాగాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అయిన శామ్ పిట్రోడా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలే దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. అధికార బీజేపీకి కాంగ్రెస్ పార్టీ కొత్త అస్త్రం ఇచ్చినట్లయింది. అయితే దీనిపై శామ్ పిట్రోడాతోపాటు పలువురు సీనియర్లు వివరణ ఇస్తున్నా.. జరగాల్సిన నష్టం జరిగిపోయింది.అమెరికాలో వారసత్వ పన్ను చట్టం అమలులో ఉంది. దీని ప్రకారం.. ఆ దేశంలో ఎవరైనా 100 మిలియన్ డాలర్ల ఆస్తి సంపాదిస్తే.. అతడి మరణానంతరం ఆ ఆస్తిలో 55 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. 45 శాతం మాత్రమే అతడి వారసులకు చెందుతుంది. ఇది చాలా ఆసక్తికరమైన చట్టం. సంపాదించిన ఆస్తిలో సగానికిపైగా సమాజం కోసం వదులుకోవాలని ఈ చట్టం చెబుతుంది. సంపాదించిన వ్యక్తికే ఈ ఆస్తి మొత్తం చెందదు. అయితే ఇది అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అమలవుతోంది.ఈ చట్టం తనకు బాగా నచ్చిందని శ్యామ్ పిట్రోడా అన్నారు. ఏప్రిల్ 23న ఆయన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం చెప్పారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో దశ ఓటింగ్‌కు ముందు ఆస్తి పంపిణీపై రాజకీయ గందరగోళం మధ్య, వారసత్వ పన్నుపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా చేసిన ప్రకటనపై రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఆయన ప్రకటనపై భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టగా, శామ్ పిట్రోడా ప్రకటనకు కాంగ్రెస్ దూరంగా ఉంది.అమెరికాలో, వారసత్వపు పన్ను చట్టం ఉంది. ఎవరైనా 100 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను కలిగి ఉంటే, అతను చనిపోయినప్పుడు అతని పిల్లలకు 45% మాత్రమే బదిలీ అవుతాయి. ప్రభుత్వం మిగిలిన 55% తీసుకుంటుంది. ఇది ఆసక్తికరమైన చట్టమని సామ్ పిట్రోడా పేర్కొన్నారు. మీరు సంపదను సృష్టించారు, మీ సంపదను ప్రజలకు వదిలివేయాలి, మొత్తం కాదు, సగం, ఇది సముచితమని భావిస్తున్నానని, దానిని పేదలకు పంచుతామని శామ్ పిట్రోడా చెప్పారు."భారతదేశంలో ఆ పరిస్థితి లేదని, ఒకరి సంపద రూ. 10 బిలియన్లు, అతను చనిపోతే, అతని పిల్లలకు రూ. 10 బిలియన్లు చెందుతుందని, ప్రజలకు ఏమీ లభించదు. కాబట్టి దీనిపై దేశవ్యాప్తంగా ప్రజలు చర్చించుకోవాల్సిన అవసరముందన్నారు శామ్ పిట్రోడా. సంపద పునర్విభజనపై కొత్త విధానాలు తీసుకురావల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. సంపద కేవలం ధనవంతుల ప్రయోజనాల కోసం మాత్రమే కాదన్నారు.తాను చేసిన ప్రకటనను సామ్ పిట్రోడా సోషల్ మీడియా వేదికగా సమర్థించుకున్నారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో రాశారు. "వాస్తవాలను మాత్రమే ప్రస్తావించానని, వాటి గురించి ప్రజలు చర్చించుకోవాల్సిన అంశాలని చెప్పాను. దీనికి కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ విధానానికి సంబంధం లేదు. 55% తీసేస్తామని ఎవరు చెప్పలేదన్నారు. భారతదేశంలో ఇలాంటివి జరగాలని ఎవరు చెప్పారు? బీజేపీ ఎందుకు భయపడుతున్నాయి? అంటూ శామ్ పిట్రోడా ప్రశ్నించారు.శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. శామ్ పిట్రోడా ప్రకటనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించిన కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్, "సామ్ పిట్రోడా సహా ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి గురువు, స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శకుడు శామ్ పిట్రోడా. భారతదేశ అభివృద్ధికి ఆయన అసంఖ్యాకమైన, శాశ్వతమైన కృషి చేశారు. అతను ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు. పిట్రోడా తాను బలంగా భావించే సమస్యలపై బహిరంగంగా తన అభిప్రాయాలను వ్యక్తపరుస్తాడు. ఖచ్చితంగా, ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తి తన వ్యక్తిగత అభిప్రాయాలను చర్చించడానికి, వ్యక్తీకరించడానికి, చర్చించడానికి స్వేచ్ఛ ఉంది. పిట్రోడా అభిప్రాయాలు ఎల్లప్పుడూ భారత జాతీయ కాంగ్రెస్ స్థితిని ప్రతిబింబిస్తాయని దీని అర్థం కాదన్నారు జైరాం రమేష్. ప్రస్తుతం తన వ్యాఖ్యలను రాజకీయం చేయడం సరికాదన్నారు. ఎన్నికల ప్రచారం నుండి దృష్టిని మరల్చడానికి ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రమాదకర ఉద్దేశాలు ఒకదాని తర్వాత ఒకటిగా తెరపైకి వస్తున్నాయన్నారు. మధ్యతరగతి ప్రజలపై మరిన్ని పన్నులు విధించాలని రాజకుటుంబానికి చెందిన యువరాజు సలహాదారు కొంతకాలం క్రితం చెప్పారు. ఇప్పుడు ఈ వ్యక్తులు మరో అడుగు ముందుకేశారు. ఇప్పుడు వారసత్వపు పన్ను విధిస్తామని, తల్లిదండ్రుల నుంచి వచ్చే వారసత్వంపై కూడా పన్ను విధిస్తామని కాంగ్రెస్ చెబుతోందని విమర్శించారు.గత పదేళ్లలో దేశంలో ఆర్థిక అంతరాలు భారీగా పెరిగాయని చెప్పారు. సందప పంపిణీ అంటే ఒకరి ఆస్తులు లాక్కొని మరొకరికి ఇవ్వడం కాదు. సంపద కేంద్రీకరణ జరుగకుండా పంచడం. అంటే ఏకస్వామ్యాన్ని నిరోధించడం అని వివరించారు. మన దేశంలో కనీస వేతనాలు దక్కడం లేదని తెలిపారు.

## తూర్పు ఆఫ్రికా దేశాలను వణికిస్తున్న భారీ వర్షాలు..

### టాంజానియాలో 155 మంది మృతి

తూర్పు ఆఫ్రికా దేశాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు టాంజానియా కెన్యా, బురుండీల్లో వరదలు సంభవించాయి. దీంతో ఆయా దేశాల్లో పరిస్థితులు దయనీయంగా మారాయి. పలు ప్రధాన నదులు ఉప్పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి.భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలకు టాంజానియా దేశంలో సుమారు 155 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ ప్రధాని కాసిమ్ మజాలివా తాజాగా



వెల్లడించారు. బలమైన గాలులు, వరదల కారణంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంట నష్టంతోపాటు రోడ్లు, వంతెనలు, రైల్వేలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పలు చోట్ల కొండచరియలు కూడా విరిగిపడినట్లు చెప్పారు. ఈ వర్షాల కారణంగా సుమారు 236 మంది గాయాలపాలైనట్లు తెలిపారు. 51 వేలకు పైగా ఇల్లు ధ్వంసమయ్యాయని, సుమారు రెండు లక్షల మంది వరదలకు ప్రభావితమయ్యారని ప్రధాని కాసిమ్ పేర్కొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమర్జెన్సీ సర్వీసెస్ సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వదల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వివరించారు. మే నెలలో కూడా వర్షాలు కొనసాగుతాయని కాసిమ్ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభావిత ప్రాంతాలను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.ఇక టాంజానియా పొరుగు దేశాలైన కెన్యా, బురుండీలలో కూడా భారీ వర్షాల కారణంగా పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి. కెన్యాలో వర్షాల కారణంగా 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. తూర్పు ఆఫ్రికా ప్రాంతం ప్రస్తుత వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైనట్లు స్థానిక అధికారులు తెలిపారు.

## రాగల ఐదురోజులు వడగాలులు..

### బయటకు రావొద్దన్న వాతావరణ కేంద్రం..!

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ



గద్వాల జిల్లాలకు వడగాలలు వీస్తాయని చెప్పింది.సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అవకాశాలు కురిసే ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

## బిఆర్ఎస్ అభివృద్ధి చేసి చూపింది

### దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ విఫలం

### బిజెపివి మాటలే తప్ప చేతల్లో శూన్యం

### మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

వనపర్తి,ఏప్రిల్26: రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు కాలయాపన చేస్తోందిన అన్నారు. పంటలు ఎండిపోతున్నా..మంచినీళ్ల దక్కక గొంతులు ఎండుతున్న పట్టింపు లేదన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు ఇవాళ్ల అధికారం చేపట్టి, విమర్వలు చేస్తూ.. తిరుగుతున్నారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సభలు పెట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే దమ్ముంటే కేంద్రంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బిజెపి నేతలు లెక్కలు చెప్పాలన్నారు. గుజరాత్ ఏర్పడి 63 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందించామని, అయితే దానిని కొనసాగించలేక కాంగ్రెస్ చతికిల పడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. అంతేగాని చేసిన పనులను తక్కువగా చేసి విమర్శలు చేస్తే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

## సమగ్ర పంటలబీమా ఎక్కడ!

న్యూఢిల్లీ,ఏప్రిల్26: ఎన్నికల వేళ రైతులపై అందరూ జాలి చూపిస్తున్నవారే. వారికి రుణమాఫీ చేస్తామని కొందరు, గతంలో మేం చేసిన కార్యక్రమాలు అమలు కావడం లేదని మరికొందరు, మద్దతు ధరలు చెల్లిస్తామని ఇంకొందరు ఇలా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. 75 ఏళ్ల ఎన్నికల భారతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఇది సర్వసాధారణంగా మారింది. విపత్తు సాయం కింద కొంత నిధిని కేంద్ర,రాష్ట్రాలు కలపి పటిష్ట యంత్రాంగాన్ని, నిధిని ఏర్పాటు చేస్తే బాగుండేది. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి విపత్తు కలిగినా ఆదుకునేలా ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. ప్రత్యేక నిధులు ఉండాలి. ఈ నిధులను తక్షణం రైతులకు అందించేలా చూడాలి. సమగ్ర పంటల బీమా అన్నది దేశానికంతటికీ ఒకేలా ఉండేలా చొరవ తీసుకోవాలి. బీమా కంపెనీలు తక్షణం నష్టం అంచనావేసి పంట నష్టాన్ని అందించాల చూడాలి. రైతుల సంక్షేమం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. కార్యాచరణ సిద్ధం చేయాలి. దేశంలో ఉన్న ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి సమగ్ర పంటలబీమా పథకం రచించాలి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలతో ప్రమేయం లేకుండా సాయం అందేలా చూడాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు. ఇటీవల పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో అన్నదాతల నెత్తిన పిడుగుపడింది.

### రైతులను సకాలంలో ఆదుకోవడంలో విఫలం

పెట్టిన పెట్టుబ డులు వర్షార్పణం అయ్యాయి. పంటలు వస్తే అప్పులు తీర్చి..మళ్లీ కొత్త పంటలు వేద్దామన్న ఆలోచనతో సాగుతున్న తరుణంలో గాలివాన దొంగదెబ్బతీసింది. కొన్నిచోట్ల అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. మరికొన్ని చోట్ల కరువు వెక్కిరించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చేతికొచ్చిన పంటలు నాశనం అయ్యాయని ఆందోళన లకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట.. చేతికొచ్చే సమయంలో నేలపాలవుతుండంపై అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం పెద్ద మనసు చేసుకోవాలి.

ఉదారంగా సాయం ప్రకటించాలి. నష్టాల అంచనాలతో కాలక్షేపం చేయకుండా... కాలయాపన జరక్కుండా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపాలి. జిల్లాల వారీగా పంటనష్టాలను తక్షణం లెక్కలు వేయాలి. గ్రామాల వారీగా పంట నష్టాలను గుర్తించాలి. రైతులకు భరోసా ఇవ్వాలి. అధైర్య పడకుండా చూడాలి. సమీక్షలతో కాకుండా చేయూతతో వారిని అక్కున చేర్చుకోవాలి. కానీ ఎన్నికల కాలం కావడంతో వారి దిక్కు చూసిన వారు తక్కువే. ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే వస్తున్నాయి.. కళ్ల ముందే ధాన్యం మాయమైతే ఏమీ చేయలేని నిస్సహాయుడిగా నిలిచిపోయాడు.

## తెలంగాణ కోసమే నేను పుట్టా

నల్గొండ, ఏప్రిల్ 26,తనను దేవుడు తెలంగాణ కోసమే పుట్టించారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రజల గుండె చీలిస్తే కనిపించేది కేసీఆర్ అని.. కేసీఆర్ గుండె చీలిస్తే కనిపించేది తెలంగాణ ప్రజలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్.. అర్వపల్లి, తిరుమలగిరి, జనగాం మీదుగా భువనగిరి చేరుకున్నారు. మార్గమధ్యలో పలు చోట్ల కార్యకర్తలు ప్రజలకు అభివాదం చేశారు.. మొత్తం మూడు పార్టీలు పోటీలో ఉన్నాయి. పిచ్చిగా ఉన్మాదంతో కాకుండా ఏపార్టీకి ఓటు వేయాలో ఏ పార్టీ మనకోసం పనిచేస్తదో ఆలోచించి ఓటేయాలి. బీజేపీ మేకిన్ ఇండియా అంటూ పెద్ద పెద్ద నినాదాలు చేస్తూ ఒక్కటి అమలు చేస్తలేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళల మీద దాడులు జరుగుతున్నాయి. డాలరు విలువ 83 రూపాయలకు పెరిగింది. ఒకపార్టీ దేవుని పేరు చెప్పి ఓట్లు అడుగుతంది.. ఇంకో పార్టీ దేవుని మీద ఒట్లు.. ఇదీ నడుస్తాంది. మనం అద్భుతంగా యాదాద్రిని నిర్మించుకున్నం కానీ ఎన్నడూ ఓట్లకోసం వాడుకోలే. భువనగిరిలో బీజేపీ కాంగ్రెస్ మిలకత్ అయినయి. అక్షింతలు తీర్థాలు మన పిలగాన్ల కడుపునింపుతదా? తలకాయ తెగిపడ్డా కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టనని చెప్పిన మోడీకి. కేంద్రం ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇయ్యలే. తెలంగాణకు అన్యాయం చేసింది బీజేపీ. ఇప్పుడు యువత భవిష్యత్తు మీదే ఆలోచించాలి. మన శత్రువే కాంగ్రెస్ పార్టీ. నాడు ఎవ్వడు లేకున్నా తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకుని పదేండ్లు నడిపినాం. తల్లికోడివలే అందరినీ కాపాడుకున్నాం. మొదటి సంవత్సరంలోనే చెడిపోయిన కరెంటును బాగుచేసుకున్నాం. రైతులకు రైతుబంధు ఇచ్చుకున్నాం. బసవపురం రిజర్వాయర్ కట్టుకున్నం. కాంగ్రెస్ పెద్దలు ఐదెకరాలకు రైతుబంధు ఇస్తామంటున్నారు. మరి ఆరో ఏకరం వాడు ఎటుపోవాలి? పొలాలను ఎండబెట్టింద్రు. బోర్లు ఎండినాయి పూడికలు తీసే క్రేన్లు మల్లొచ్చినాయి. ధాన్యం కొంటలేరు. రాత్రిపూట మోటర్ పెట్టి పాము కాట్లకు సచ్చే దుర్మార్గపు పాలన కాంగ్రెస్ ది. కేసీఆర్ పొంగనే కట్క బంజేసినట్టే నీళ్లు ఆగినాయి కరెంటు ఆగింది. దద్దమ్మ ప్రభుత్వం కాకుంటే ఏందన్నట్టు. రైతులు చనిపోతే ఒక్క మంత్రి పోలె సీఎం పోలె. నా కండ్లముందాలనే పంట ఎండిపోతే ఎంజేయాల్నే నోరుమూసుకుని ఊకోవాల్నా కొట్లాడాల్నా? ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇస్తాలేరు. చేనేత కార్మికులను ఆదుకుంటలేరు. నిరుద్యోగ భత్యం లేదు.. అంతా బోగస్. పంట ధాన్యానికి ఐదొందలు బోనస్ అన్నరు ఇప్పుడు లేదు అంటున్రు. రెండు లక్షలు రుణమాఫీ అన్నారు ఇచ్చింద్రా? కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం తుస్సుమన్నది బోనస్ అయింది.గృహజ్యోతికి విద్యుత్తు.. పరిస్థితి అన్న వస్త్రాలకు పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టు అయింది. స్కూటీ రాలేదు కానీ లూటీ అయితాది. నన్ను తెలంగాణ కోసం పుట్టించింద్రు దేవుడు. ప్రజల గుండె చీలిస్తే కనిపించేది కేసీఆర్.. కేసీఆర్ గుండె చీలిస్తే కనపడితే కనిపించేది తెలంగాణ ప్రజలు. దేర్ హోగా మగర్ అందేర్ నహీ.. మనది సెక్యులర్ పార్టీ. నా బిడ్డను తీసుకపోయి అరెస్ట్ చేసింద్రు.. ప్రాణం పోయేదాకా న్యాయం కోసం కొట్లాడుతాం. బీఆర్ఎస్ కారు గుర్తుమీద ఓటేసి క్యామ మల్లేష్ గారిని గెలిపించండి. ఆయన 24 గంటలు మీ సేవలో వుంటాడు తలలో నాలుక లాగా ఉంటాడు. ఇదే ఉత్సాహం మే 13 దాకా చూయించి బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని కేసీఆర్ పిలుపు ఇచ్చారు.

## హెలికాప్టర్‌కు నో పర్మిషన్..

## ఎడ్లబండిలో వచ్చి నామినేషన్ దాఖలు



పాట్నా:ఎన్నికల వేళ నేతల మధ్య మాటల తూటాలు పేలడంతో పాటు చిత్ర విచిత్రాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా నామినేషన్ పర్వంలోనైతే అభ్యర్థులు తమ బలాబలాలను ప్రదర్శిస్తుంటారు.ఈ క్రమంలోనే ఆసక్తికర ఘటనలు, పరిణామాలు చోటు చేసుకుంటుంటాయి. ఇదే తరహాలో బిహార్‌లోని సమస్తిపూర్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఒకరు నామినేషన్ వేసేందుకు హెలికాప్టర్‌లో వస్తానని అధికారులను అనుమతి అడిగారు.హెలికాప్టర్‌లో వచ్చి నామినేషన్ వేసేందుకు స్వతంత్ర అభ్యర్థి అమ్రేష్‌రాయ్‌కి అధికారులు అనుమతి నిరాకరించారు. దీంతో ఆయన హెలికాప్టర్ నుంచి ఏకంగా ఎడ్లబండి రేంజ్‌కు వచ్చేశారు.ఎడ్లబండిలో ఊరేగింపుగా వచ్చి డ్యాన్సులతో హోరెత్తించి నామినేషన్ దాఖలు చేశారు. హెలికాప్టర్‌కు అనుమతివ్వనందుకే తాను ఎడ్లబండిలో వచ్చి నామినేషన్ వేశానని అమ్రేష్‌రాయ్ చెప్పారు.

## పొలిటికల్ ఎంట్రీ.. డీకే శివకుమార్ కుమార్తె ఐశ్వర్య ఆసక్తికర వ్యాఖ్యలు

బెంగళూరు: రాజకీయ రంగ ప్రవేశంపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కుమార్తె ఐశ్వర్య స్పందించారు. లోక్‌సభ ఎన్నికల రెండో దశ పోలింగ్‌లో భాగంగా ఐశ్వర్య శుక్రవారం(ఏప్రిల్26?) బెంగళూరులో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.తనకు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనేదీ లేదని స్పష్టం చేశారు ఐశ్వర్య. 'నాకు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనేదీ లేదు. నేను విద్యాసంస్థలు నడుపుతున్నాను. దేశం గర్వపడేలా అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు వారి వారి రంగాల్లో పనిచేయాలి.బెంగళూరు రూరల్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన బాబాయి డీకే సురేష్‌కు మద్దతిస్తున్నట్లు తెలిపారు. కాగా, 2019 ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచింది డీకే సురేష్ ఒక్కరే కావడం గమనార్హం. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలోని 28 ఎంపీ సీట్లలో బీజేపీ ఏకంగా 25 సీట్లు గెలుచుకుంది.








# ప్రభాస్ తో బాలీవుడ్ బ్యూటీ.. ఇది అసలు మ్యాటర్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో సినిమా చేయాలి అని చాలామంది బ్యూటీలు ఎదురుచూస్తున్నారు అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రస్తుతం ప్రభాస్ ఎలాంటి సినిమా చేసిన కూడా వరల్డ్ వైడ్ గా ఊహించని స్థాయిలో రెస్పాన్స్ అందుకుంటూ ఉన్నాడు. బాక్సాఫీస్ వద్ద ఈజీగా 500 కోట్ల మార్కెట్ తో దూసుకుపోతున్న ఈ రెబల్ స్టార్ రాబోయే రోజుల్లో మళ్ళీ 1000 కోట్ల మార్కెట్ ను టచ్ చేస్తాడు అని చెప్పవచ్చు.ఆ రెంజ్ లో అయితే క్రేజీ ప్రాజెక్టులు లైన్లో ఉన్నాయి. ప్రభాస్ ప్రస్తుతం కల్కి సినిమాతో పాటు రాజా సాబ్ సినిమాను కూడా ఫినిష్ చేసే పనిలో బిజీగా ఉన్నాడు. కల్కి సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా రాజా సాబ్ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ఇక నెక్ట్స్ హను రాగవపూడి తో కొత్త ప్రాజెక్టును మొదలు పెట్టబోతున్నాడు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో కూడా ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. దానికి ఇప్పటికే స్పిరిట్ అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. త్వరలోనే ఈ సినిమాపై కూడా కీలకమైన అప్డేట్ అయితే



రాబోతోంది. ఇక సలార్ 2 సినిమా కూడా నెక్ట్స్ పట్టాలు ఎక్కబోతున్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్ తో బాక్స్ ఆఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక సీక్వెల్ అయితే అంతకుమించి అనేలా ఉంటుంది అని మేకర్స్ గట్టిగానే అంచనాలు పెంచేస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఫస్ట్ పార్ట్ కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను కూడా షూట్ చేసేసాడు. అయితే సెకండ్ పార్ట్ లో కీలకమైన యాక్షన్ ఘట్టాలను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కూడా మరొక కీలకపాత్రలో కనిపించబోతున్నట్లుగా చాలా రోజులుగా కొన్ని కథనాలు అయితే వెలువడుతున్నాయి. సినిమాలో మెయిన్ హీరోయిన్ గా శృతిహాసన్ నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే సెకండ్ పార్ట్ లో మాత్రం కియార అద్వానీని హైలైట్ చేస్తూ ఆమెతో ఒక స్పెషల్ సాంగ్ కూడా ప్లాన్ చేస్తున్నట్లుగా గాసిప్స్ అయితే పుట్టుకొస్తూ ఉన్నాయి. ఇక ఈ విషయంలో మొత్తానికి ఒక క్లారిటీ అయితే వచ్చేసింది. కీయరా అద్వానీ అయితే సలార్ 2 సినిమాలో ఎలాంటి పాత్రలో కనిపించడం లేదని సమాచారం. ఒక స్పెషల్ సాంగ్ అయితే ప్లాన్ చేస్తున్నారు. కానీ అందులో కీయరా ఉంటుందా లేదా అనేది విషయంలో కూడా ఎవరు కూడా సరైన క్లారిటీ ఇవ్వలేదు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఎవరిని సెలెక్ట్ చేసుకుంటాడో భవిష్యత్తులో తెలుస్తుంది. ప్రస్తుతం అయితే ఇంకా ఎవరిని ఫిక్స్ చేయలేదని సమాచారం.

# రోహిత్ శర్మపై సంచలన వ్యాఖ్యలు

"రోహిత్ శర్మ పట్ల నాకు చాలా గౌరవం ఉంది. అతడొక అద్భుతమైన క్రికెటర్. కానీ.. ప్రస్తుతం బ్యాటింగ్ ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. రోహిత్‌తో పోలిస్తే విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, శుబ్‌మన్ గిల్ మెరుగైన ఫామ్‌లో ఉన్నారు.ఓపెనింగ్ స్థానాల కోసం గట్టి పోటీనిస్తున్నారు. అయితే, రోహిత్ శర్మ కెప్టెన్ కాబట్టి కచ్చితంగా అతడొక ఓపెనర్‌గా ఉంటాడు. కాబట్టి ఫామ్‌లో ఉన్న ఎవరో ఒక ఆటగాడు బ్యాటింగ్ ఆర్డర్‌లో వెనుక రావాల్సి ఉంటుంది.నిజానికి ఇలాంటి సమయంలో.. వరల్డ్‌కప్ టోర్నీకి ముందు రోహిత్ శర్మను టీమిండియా కెప్టెన్‌గా తిరిగి పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగిస్తూ బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరికాదు.ప్రస్తుతం టీ20 ఫార్మాట్లో రోహిత్ శర్మ ఐడియల్ కెప్టెన్ కాదు. అతడి కోసం యశస్వి జైస్వాల్, శుబ్‌మన్ గిల్‌లలో ఎవరో ఒకరిపై తప్పక వేటు పడుతుంది" అని కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ డైరెక్టర్ జాయ్ భట్టాచార్య సంచలన వ్యాఖ్యలు చేశాడు.

# పీకాక్ పై పరిమళించిన యువ రాణి!

మాజీ మిస్ వరల్డ్..మిస్ ఇండియా మానుషీ చిల్లర్ ఫ్యాషన్ ఎంపికల్లో తానో బ్రాండ్ బ్యూటీ. ఎప్పటికప్పుడు తనదైన మార్క్ అప్పిరియన్స్ తో అలరించడం అమ్మడి ప్రత్యేకత. మోడలింగ్ లో ఆరితేరిన బ్యూటీ కావడంతో నలుగురిలో మరింత స్పెషల్ గా ఫోకస్ అవుతుంటుంది. తాజాగా ప్రఖ్యాత పీకాక్ మ్యాగజైన్ కవర్ పై అమ్మడి మెరుపులతో ఫిదా చేస్తుంది. వైట్ కలర్ లెహంగా దుస్తుల్లో యువరాణిలో ముస్తాబైన విధానం మంత్రముగ్దుల్ని చేస్తుంది.మానుషీ అందాన్ని ఎంబ్రాయిడరీ డిజైన్ మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. మెడలో




డైమండ్ జ్యూలరీ..నుదిటిన డిజైనర్ పాపిడి బొట్టు తో మరింత ప్రకాశవంతంగా మెరిసిపోతుంది. మరో పిక్ లో గులాబీ రంగులో పరిమళించడం అంతకు మించి వావ్ అనిపిస్తుంది. డ్రెస్ డిజైన్ ని మ్యాచ్ చేస్తూ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది అమ్మడిని సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది. అద్భుతమైన ఉపకరణాల తో మానుషీ అందం రెట్టింపు అయింది.నెక్లెస్‌లు, మిరుమిట్లు గొలిపే చెవిపోగులు, బ్యాంగిల్స్.. ప్రతీది ఎంతో అదంగా ప్రొజెక్ట్ చేస్తున్నాయి. మ్యాకప్ మరింత షైనింగ్ ని తీసుకొచ్చింది. డార్క్ పింక్ ఐలైనర్‌తో జత చేసిన బోల్డ్, డార్క్ రెడ్ లిప్‌స్టిక్ నేచురల్ బ్యూటీని హైలైట్ చేస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. మానుషీ అభిమానులు తనివి తీరా అందాన్ని చూసి ఆస్వాదిస్తున్నారు.ఇక మానుషీ కెరీర్ సంగతి చూస్తే! ఏ ముహూర్తాన లాంచ్ అయిందో గానీ అనని పరాజయాలే ఎదురవుతున్నాయి. డెబ్యూ 'సామ్రాట్ పృథ్వీరాజ్' ఆశించిన ఫలితాన్నివ్వలేదు. అటుపై నటించిన 'గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ' కూడా నిరాశనమే మిగిల్చింది. టాలీవుడ్ వెంచర్ 'ఆపరేషన్ వాలెంటైన్' అదే వరుసలో నిలిచింది. ఇటీవల విడుదలైన 'బడే మియాన్ చోటే మియాన్' డిజాస్టర్ నే నమోదు చేసింది. ప్రస్తుతం ఆమె పైప్‌లైన్‌లో ఒకే ఒక చిత్రం ఉంది. జాన్ అబ్రహంతో ' టెహ్రాన్' అనే సినిమాలో నటిస్తోంది. ఈసినిమాతో హిట్ అందుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

# టాలీవుడ్ డైరెక్టర్ బాలీవుడ్ డెబ్యూ.. నిజమెంత?

హీరో ప్రభాస్ మున్నా సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు సంపాదించుకున్నారు స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి. ఆ తర్వాత బృందావనం, ఎవడు, ఊపిరి, మహర్షి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. గత ఏడాది కోలీవుడ్ లోకి అడుగుపెట్టారు. దళపతి విజయ్ హీరోగా ఆయన తెరకెక్కించిన వారిసు(వారసుడు) 2023 సంక్రాంతికి విడుదలై సందడి చేసింది. ఇటు తెలుగులోనే కాకుండా అటు తమిళంలో కూడా ఈ మూవీతో కమర్షియల్ సక్సెస్ సాధించారాయన. ఈ సినిమా తర్వాత మరో మూవీ స్టార్ట్ చేయలేదు వంశీ పైడిపల్లి. అయితే ఆయన బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. షాహిద్ కపూర్ హీరోగా వంశీ పాన్ ఇండియా స్థాయిలో సినిమాను రూపొందించనున్నారని టాక్ నడుస్తోంది. షాహిద్ కపూర్ కు ఇప్పటికే స్టోరీని వంశీ చెప్పారని, దానికి ఆయన కూడా ఓకే చెప్పారంటూ నెట్టింట పలు రూమర్స్ హల్ చల్ చేశాయి. దిల్ రాజే ఆ మూవీ నిర్మించనున్నారని కూడా వార్తలు వచ్చాయిఅయితే తాజాగా ఈ విషయంపై డైరెక్టర్ వంశీ పైడిపల్లి స్పందించారు. ఆ వార్తల్లో ఎటువంటి నిజం లేదని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికైతే ఎలాంటి అనౌన్స్మెంట్ చేసే ఆలోచనలో లేనని తేల్చి చెప్పారు. మరి నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏ జోనర్ లో ఉంటుందని,



ఏ భాషలో తెరకెక్కనుందన్న ప్రశ్నకు.. ఆ వివరాలు పంచుకునేందుకు ఇంకా టైమ్ ఉందని తెలిపారు. ప్రస్తుతానికి ఏది కూడా రివీల్ చేయలేనని చెప్పారు. ఇక దళపతి విజయ్ హీరోగా తెరకెక్కిన వారిసుకు దిల్ రాజు నిర్మాతగా వ్యవహరించారు. ఇందులో నేషనల్ క్రష్ రష్మిక హీరోయిన్ గా నటించారు. పూర్తి స్థాయి కుటుంబ కథా చిత్రానికి పలు కమర్షియల్ హంగులు జోడించి వంశీ ఈ సినిమాను రూపొందించారు. ఈ మూవీ తర్వాత దళపతితో మరో సినిమా చేయడానికి ట్రై చేశారు వంశీ. కానీ అది కుదరలేదు. అలా ఇప్పటి వరకు ఆయన నుంచి కొత్త సినిమా ప్రకటన రాలేదు. చెప్పాలంటే మున్నాతో వంశీ పైడిపల్లిని దర్శకుడిగా దిల్ రాజే పరిచయం చేశారు. ఆ తర్వాత బృందావనం, ఎవడు, మహర్షి, వారిసు సినిమాలు వీరిద్దరి కాంబోలో వచ్చాయి. వంశీ పైడిపల్లి తీసిన ఊపిరి తప్ప మిగతా అన్ని సినిమాల ప్రొడక్షన్ లో దిల్ రాజు భాగమయ్యారు. అందుకే షాహిద్, వంశీ పైడిపల్లి సినిమా రూమర్లలో కూడా దిల్ రాజు పేరు వినిపించింది. మరి ఎప్పటికైనా వంశీ బాలీవుడ్ ఎంట్రీ ఇస్తారో లేదో చూడాలి.


# పూజా బేబీ తగ్గదంతే..!

సౌత్ లో స్టార్డం ని ఎంజాయ్ చేస్తూ స్టార్స్ తో జత కడుతూ వచ్చిన పూజా హెగ్డే కెరీర్ సడెన్ గా డ్రాప్ అయిపోయింది. తనకు స్టార్ డం ఇచ్చిన టాలీవుడ్ లోనే ఆమెను ఎవరు పట్టించుకోకపోవడం జీర్ణించుకోలేకపోతుంది పూజా బేబీ. గుంటూరు కారం నుంచి బయటకు రావడమే ఆమె చేసిన పెద్ద తప్పనుకునేలా పరిస్థితి ఏర్పడింది. అటు బాలీవుడ్ లో కూడా పూజా హెగ్డేకి పెద్దగా అవకాశాలు లేవు. ప్రస్తుతం అక్కడ షాహిద్ కపూర్ తో దేవా సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా పూర్తైతే అక్కడ ఖాళీ అయినట్టే. దేవా సినిమా కోసం కూడా పూజా హెగ్డే బాగా కష్టపడుతుందని టక్.ఇదిలా ఉంటే కొద్దిపాటి గ్యాప్ తర్వాత పూజా బేబీకి టాలీవుడ్ నుంచి పిలుపు వచ్చిందని చెబుతున్నారు. పాన్ ఇండియా సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం అమ్మడిని సంప్రదించారట. ఎన్.టి.ఆర్, కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న దేవర సినిమాలో ప్రత్యేక గీతం కోసం బుట్ట బొమ్మని తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించుకున్నారట. అయితే రాక రాక వచ్చిన ఛాన్స్ కదా పూజా ఏమైనా తగ్గుతుందేమో అనుకున్నారు కానీ అమ్మడు మాత్రం స్పెషల్ సాంగ్ చేస్తా కానీ అడిగినంత రెమ్యునరేషన్ ఇవ్వాల్సిందే అని అంటుందట.సినిమాకు 3 కోట్ల దాకా తీసుకునే పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ కోసం కూడా 2 కోట్ల దాకా డిమాండ్ చేస్తుందని టాక్. పూజా హెగ్డే సినిమాలు చేయకపోయినా సోషల్ మీడియా ఫోటోలతో అమ్మడిని తెలుగు ఆడియన్స్ ఫాలో అవుతున్నారు. తెలుగులో ఆమె క్రేజ్ కొనసాగుతూనే ఉన్న కారణంగా అమ్మడు అడిగిన 2 కోట్లు ఇచ్చేందుకు ఓకే అన్నారట. దేవర సినిమాలో స్పెషల్ సాంగ్ కూడా అదిరిపోతుందని అంటున్నారు. అనిరుద్ ఈ సాంగ్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్నాడట.సో ఎన్.టి.ఆర్ తో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టే. వీరిద్దరు కలిసి అరవింద సమేత సినిమాలో నటించారు. తారక్ తో స్పెషల్ సాంగ్ లో స్టెప్పులు వేయడం అంటే అది టఫ్ టాస్కే కానీ పూజా బేబీ ట్రై చేయాలని ఫిక్స్ అయ్యింది. దేవరతో మళ్లీ తెలుగులో కనిపించబోతున్న అమ్మడు ఇక మీదట ఇక్కడ ఎలాంటి ఛాన్స్ వచ్చినా చేయాలని అనుకుంటుంది. ఈ క్రమంలోనే నాగ చైతన్య నెక్స్ట్ సినిమాలో పూజా హెగ్డే సెలెక్ట్ అయ్యిందని చెప్పుకుంటున్నారు.

# హైదరాబాద్ జట్టు ఘోర పరాజయం.. కావ్య మారన్ రియాక్షన్ వైరల్

ఐపీఎల్-17 సీజన్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌లు గెలిచి ఊపు మీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ కు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఝలక్ ఇచ్చింది. సొంతగడ్డ ఉప్పల్‌లో హైదరాబాద్‌ను 35 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. భారీ ఛేదనలో సన్‌రైజర్స్ ఆదిలోనే తడబడింది. తొలి ఓవర్లోనే వికెట్ కోల్పోవడంతో హైదరాబాద్ తర్వాత ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. క్రీజులోకి వచ్చినోళ్లు వచ్చినట్టే వెనుదిరిగారు.ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో స్టాండ్స్‌లో మ్యాచ్‌ను వీక్షిస్తున్న జట్టు ఓనర్ కావ్య మారన్ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః) బౌలర్లు.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్ల వికెట్లు తీస్తున్నప్పుడు కావ్య మారన్ పలు రకాల ఎక్స్‌ప్రెషన్స్‌తో కనిపించారు. నిరాశ, అసహనం, బాధ ఆమె ముఖంలో స్పష్టంగా కనిపించింది. కావ్య మారన్ రియాక్షన్స్‌కు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఇదే ఉప్పల్ స్టేడియంలో గత నెల చివర్లో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు ఊచ్రూతలూగించిన విషయం తెలిసిందే. హైదరాబాదీ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 277 పరుగుల స్కోర్ చేశారు. అయితే స్టాండ్స్‌లో మ్యాచ్‌ను వీక్షించిన ఆ జట్టు ఓనర్ కావ్య మారన్ రన్ ఫీస్ట్‌ను ఫుల్ ఎంజాయ్ చేసింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు భారీ షాట్లు కొడుతుంటే.. కావ్య మారన్ స్టాండ్స్‌లో గంతులేస్తూ ఆ మజాను ఫీలైంది. తనకు నచ్చిన స్టయిల్‌లో స్టెప్పులేస్తూ.. స్టాండ్స్‌లో గెంతేసింది. ఆ దృశ్యాలు అప్పట్లో తెగ వైరల్ అయిన విషయం తెలిసిందే.

# మధుమేహా వ్యాధిగ్రస్తులకు ఏఏ పానీయాలు త్రాగడం మంచిది, ఏ పానీయం మంచిది కాదు!!




డయాబెటిస్‌లో సాధారణ నమ్మకం ఏమిటంటే డయాబెటిస్ చక్కెర తినడం వల్ల వస్తుంది. వాస్తవానికి, శరీరంలోని క్లోమం ద్వారా ఉత్పత్తి అయ్యే ఇన్సులిన్ లోపం లేదా ఇన్సులిన్ రక్తంలో గ్లూకోజ్ వాడకుండా మూత్రం గుండా వెళుతుంది. ఈ పరిస్థితి ఒక వ్యాధి కాదు, శరీరం బలహీనపరిచే పరిస్థితి, ఇది కొన్ని వ్యాధుల బారినపడే అవకాశాన్ని పెంచుతుంది. అలాగే, మీకు డయాబెటిస్ వచ్చిన తర్వాత ఇది నయం కాదు. కాబట్టి, మీకు డయాబెటిస్ ఉన్నప్పుడు, దానిని నియంత్రించడానికి ఉత్తమ మార్గం ఇతర వ్యాధులు లేకుండా ఆరోగ్యంగా ఉండటం.డయాబెటిస్ నియంత్రణలో ఆహారంలో మార్పులు ముఖ్యమైనవి. కొన్ని ఆహారాలు మితంగా తీసుకోవాలి మరియు కొన్ని ఆహారాలను మీ రెగ్యులర్ భోజనంలో చేర్చుకోవాలి. చక్కెరతో తయారుచేసిన పానీయాలు తాగడం మానుకోవాలి. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (౦ఆ౦) డయాబెటిస్ తక్కువ కేలరీలు లేదా తక్కువ కేలరీలున్న ఆహారాన్ని తీసుకోవడాన్ని సిఫార్సు చేసింది. రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.ఈ ప్రయోజనం కోసం, సరైన జాగ్రత్తలను ఎంచుకోవడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, డయాబెటిస్ లక్షణాలను నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది.కేలరీలు లేని లేదా తక్కువ కేలరీలున్న ఆహారాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు అనువైనవి. మీకు క్యాలరీలు అధికంగా ఉంటే కొద్దిగా నిమ్మరసం కలపి త్రాగవచ్చు. కానీ తక్కువ కేలరీలు ఉంటే, ఎప్పుడూ ఎక్కువగా తాగకూడదు. పాలతో సహా ఇతర పానీయాలను మితంగా తీసుకోవాలి. ఇంట్లో, రెస్టారెంట్లలో మరియు భోజనానికి బయటకు వెళ్ళేటప్పుడు కూడా జాగ్రత్త వహించాలి. రండి,ఆ పానీయాల గురించి వివరంగా తెలుసుకుందాం:ఈ ఐదు రకాల పానీయాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉత్తమమైనవిఈ ఐదు రకాల పానీయాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉత్తమమైనవి. పద్ధతి. ప్రత్యామ్నాయంగా, మీరు పుచ్చకాయ పండ్లను కలపవచ్చు మరియు తినవచ్చు.2. గ్రీన్ టీ2. గ్రీన్ టీగ్రీన్ టీ తాగడం వల్ల మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది అధిక రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.కొన్ని పరిశోధనలు రోజుకు ఆరు కప్పుల గ్రీన్ టీని తీసుకోవడం టైప్ 2 డయాబెటిస్‌ను నివారించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి, అయితే మరింత పరిశోధన జరపాల్సిన అవసరం ఉంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమకు ఇష్టమైన ఆకుపచ్చ, నలుపు లేదా మూలికా టీలను తీసుకోవచ్చు కాని డెజర్ట్ కలపకండి. కానీ టీ చేదుగా ఉన్నందున, కొద్దిగా నిమ్మకాయ పుదీనాతో కలిపితే రుచిని పెంచుతుంది, అప్పుడు త్రాగవచ్చు. రైబోస్ వంటి చల్లని టీలో కొద్దిగా నిమ్మరసం కలుపుకోవడం మరొక ఎంపిక. మీరు కెఫిన్ ఇష్టపడితే మరియు మీ ఆరోగ్యం గురించి ఆందోళన చెందకపోతే, మీరు ఎర్ల్ గ్రే మరియు జాస్మిన్ టీ త్రాగవచ్చు.3. కాఫీ3. కాఫీ2012 అధ్యయనం ప్రకారం, కాఫీ వినియోగం టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ అధ్యయనంలో, ఈ అవకాశాన్ని తగ్గించడానికి రోజుకు రెండు మూడు కప్పుల కాఫీ కనుగొనబడింది. రోజుకు నాలుగు లేదా అంతకంటే ఎక్కువ కాఫీ త్రాగే వారిలో ఒకే రకమైన షుగర్ లెవల్స్ గమనించబడింది.కెఫిన్ మరియు నాన్-కెఫిన్ రెండింటినీ కలిగి ఉన్న వ్యక్తుల ఆరోగ్య సమాచారం ఆధారంగా కెఫిన్ డయాబెటిస్ కవరేజ్ సంభావ్యతపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేదని కనుగొనబడింది. కాబట్టి, ఇతర కారణాల వల్ల మీకు కెఫిన్ వద్దు, కాఫీతో కెఫిన్ తాగవచ్చు. కానీ టీ, కాఫీలకు షుగర్ చేర్చి తాగకూడదు. కాబట్టి బ్లాక్ కాఫీ మాత్రమే మీకు మంచిది. మీరు పాలు, క్రీమ్ మరియు చక్కెర కలిపినప్పుడు, అందులోని కేలరీల పరిమాణం మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది.4. వి -8 జ్యూస్4. వి -8 జ్యూస్దాదాపు అన్ని పండ్లలో చక్కెర పదార్థం ఉంటుంది. కాబట్టి మీకు నచ్చిన టమోటాలు లేదా ఇతర కూరగాయలను సిప్ చేయడానికి బదులుగా, వాటిని నేరుగా తినడం లేదా రసం రూపంలో త్రాగాలి. ఇంకా మంచిది, మందపాటి ఆకు కూరలు, సెలెరీ, దోసకాయ మరియు కొన్ని బెర్రీల నుండి మీరు విటమిన్లు మరియు ఖనిజాలను మంచి మొత్తంలో పొందవచ్చు. కొన్ని కంపెనీలు , క్యారెట్లు, పాలకూర, పార్స్లీ, వాటర్‌క్రెస్ మరియు పాలక్ గ్రీన్స్‌తో సహా టమోటాలతో తయారు చేస్తారు.5. తక్కువ కొవ్వు ఉన్న పాలు త్రాగవచ్చు5. తక్కువ కొవ్వు ఉన్న పాలు త్రాగవచ్చుపాల ఉత్పత్తులలోని ఖనిజాలు ఉపయోగపడతాయి, కానీ అవి మీ ఆహారంలో కార్బోహైడ్రేట్ల పరిమాణాన్ని పెంచుతాయి. కాబట్టి స్కిమ్డ్ మిల్క్ లేదా ఇతర స్కిమ్డ్ మిల్క్ మరియు ఇతర పాల ఉత్పత్తులకు బదులుగా, చక్కెర లేని, తక్కువ కొవ్వు లేదా బాగా కాచీ, మీగడ తొలగించిన పాలను వాడండి. కానీ మీ రోజువారీ పాలు తీసుకోవడం ఒకటి లేదా రెండు గ్లాసులకు పరిమితం చేయండి. వీలైతే, ఈ ఉత్పత్తులను పాలు లేని లేదా పాలు వాడని, తక్కువ చక్కెర వనరులతో భర్తీ చేయండి.

## కూకట్‌పల్లిలో అక్రమంగా తరలిస్తున్న నగదు పట్టివేత



హైదరాబాద్ : ఎన్నికలలో కోడ్ నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతున్నారు. పెద్ద మొత్తంలో నగదును సీజ్ చేస్తున్నారు. తాజాగా కూకట్‌పల్లిలోవాహనాల తనిఖీలు చేపట్టి పెద్ద మొత్తంలో నగదు సీజ్ చేశారు. ఏటీఎంలో నగదు నింపే వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న రూ.25.50 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్యూర్ కోడ్, అనుమతులు లేకుండా నగదు తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు రైటర్ ప్రీవియస్ క్యాష్ లాజిస్టిక్స్ ప్రతినిధులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహారాష్ట్ర రైతు కుమారుడే.. జేఈఈ ఆలిండియా టాపర్




వాసిమ్: మహారాష్ట్రలోని వాసిమ్ జిల్లాకు చెందిన ఓ రైతుకు పుట్టిన నీలకృష్ణ గజారే.. జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా టాపర్ ర్యాంక్ సాధించాడు. సడలని పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గత రెండేళ్ల నుంచి అతను పరీక్షలు ప్రిపేరయ్యాడు. వాసిమ్ జిల్లాలోని బేల్‌ఖేడ్ గ్రామానికి చెందిన అతను చాలా కఠినమైన షెడ్యూల్‌తో పరీక్షలకు సిద్ధమయ్యాడు. ప్రతి రోజూ పది గంటల పాటు చదువుకే అంకితమయ్యేవాడు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షల ఫలితాలను గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన కుమారుడు సాధించిన విజయం పట్ల మాటలు రావడం లేదని నీలకృష్ణ తండ్రి నిర్మల్ గజారే తెలిపారు.అకోలాలోని రాజేశ్వర్ కాన్వెంట్‌లో నీలకృష్ణ ప్రైమరీ స్కూలింగ్ చేశాడు. వాసిమ్‌లోని ఖరంజాలోని జేసీ హైస్కూల్‌లోనూ చదివాడు. తన కుమారుడు హార్డ్ వర్క్ చేస్తాడని, అతను ఆర్చరీలో రాష్ట్ర, జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తండ్రి చెప్పాడు. ప్రస్తుతం అతను శ్రీ ధ్యానేశ్వర్ మాసుక్‌జీ బురుంగలే సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్నాడు.నీలకృష్ణ తెల్లవారుజామున 4 గంటలకే నిద్రలేస్తాడు. రెండు గంటల పాటు చదువుకుంటాడు. ఆ తర్వాత ప్రాణాయామం చేస్తాడు. మళ్లీ 8.30 నిమిషాలకు చదువు ప్రారంభిస్తాడు. రాత్రి 10 గంటలకు నిద్రపోతాడు. ఐఐటీ బాంబేలో ఉన్నత విద్యను అభ్యసించాలని నీలకృష్ణ ఆశిస్తున్నట్లు తండ్రి తెలిపారు. షీగావ్‌లో ఉన్న నీలకృష్ణ ప్రస్తుతం జేఈఈ అడ్వాన్స్‌డ్ కోసం ప్రిపేరవుతున్నాడు.

## ప్రచారానికి సిద్ధమైన సునీతా కేజ్రీవాల్.. అక్కడ నుంచే స్టార్ట్



ఢిల్లీ: ఢిల్లీలో లోక్‌సభ 2024 ఎన్నికలు ఆరో దశలో (మే 25) జరగనున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రధాన, ప్రతిపక్ష పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి.ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన కారణంగా ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం నిర్వహించలేదు. రేపటి నుంచి (శనివారం) ఆప్ తరఫున ప్రచారం నిరవహించనున్నట్లు కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ ప్రకటించారు.సునీతా కేజ్రీవాల్ తూర్పు ఢిల్లీ నియోజకవర్గం నుంచి రోడ్‌షో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో మాత్రమే కాకుండా పంజాబ్, హర్యానాలలో కూడా పార్టీ తరఫున ప్రచారం చేయనున్నట్లు విలేకర్ల సమావేశంలో సునీతా కేజ్రీవాల్ స్పష్టం చేశారు. శనివారం తూర్పు ఢిల్లీలో తన మొదటి రోడ్‌షోను.. ఆదివారం పశ్చిమ ఢిల్లీలో రోడ్‌షోను నిర్వహిస్తుందని సమాచారం.లిక్కర్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసింది. ఢిల్లీలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 'ఆప్' తూర్పు ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, న్యూఢిల్లీ స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టింది. ఇక ఈశాన్య ఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, చాందినీ చౌక్ స్థానాల్లో కాంగ్రెస్ తన అభ్యర్థులను నిలబెట్టింది.

# మేనిఫెస్టోలకు విలువేది

### చెప్పిందొకటి..చేసేదొకటి
### హామీ పత్రాలను పట్టించుకోని పాలకులు

న్యూఢిల్లీ,ఏప్రిల్26: ఎన్నికల ముందు హామీల పత్రం విడుదల చేయడం..అంటే మేనిఫెస్టో ద్వారా ఆకర్షించడం..తరవాత దానిని పట్టించుకోక పోవడం చూస్తున్నాం. నిజంగానే మేనిఫెస్టో అమలు చేస్తే ప్రజల కష్టాలు తీరాలి. అలా కేంద్ర, రాష్ట్రాల్లో ఎక్కడా ఇలా జరగడం లేదు. ఏ పార్టీ కూడా తాము ప్రకటించిన హామీలను అమలు చేయడం లేదు. కొత్తగా అధికారంలోకి రావడం కోసం హామీలివ్వడం తరవాత మరచిపోవడం సర్వసాధారణంగా మారింది. ఇకపోతే దశాబ్దకాలం పాలించిన బిజెపి కూడా కొత్తగా హామీలివ్వడం గమనార్హం. ఎందుకంటే పాత హామీలనే పట్టించుకోలేదు. మేనిఫెస్టో విడుదల చేసే ముందు గత హామీల అమలుపై సమీక్ష ఉండటం అవసరం. ఏం చెప్పాం ఏం చేశాం అని ప్రజలకు స్పష్టం చేయాలి. చేయలేనివి ఎందుకు చేయలేకపోయామో ఎదురైన అటంకాలేమిటో వివరించడం పార్టీల బాధ్యత. కానీ బిజెపి ఆ కనీస ధర్మాన్ని కూడా పాటించలేదు. చెప్పటమే తప్ప చేసిందేమిటో వెల్లడించడానికి సిద్ధపడ లేదని బిజెపి ఇటీవల విడుదల చేసిన తాజా మేనిఫెస్టోను చూస్తే తెలుస్తుంది. మోడీ ప్రభుత్వ పచ్చి మోసాన్ని తెలపడానికి రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) హామీ ఒక్కటి సరిపోతుంది. తాము అధికారంలోకొస్తే స్వామినాథన్ సిఫారసుల మేరకు రైతులు పంట పండించడానికి చేసే మొత్తం వ్యయానికి యాభై శాతం కలిపి ధర నిర్ణయిస్తామన్నారు. పదేళ్లల్లో ఆ హామీ అమలుకు నోచుకోలేదు. అమలు చేయలేమంటూ సుప్రీం కోర్టుకు లిఖితపూర్వక అఫిడవిట్ ఇచ్చింది బిజెపి సర్కార్. రైతుల ఆదాయాలు

పేదలు, రైతులు, యువత, మహిళలు.. అనే నాలుగు స్తంభాలపై తయారైందన్నారు మోడీ. దేశంలో చిన్న,

సన్నకారు, కౌలు రైతులు అత్యధికంగా ఉండగా, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల గుప్పెట్లోకి నెట్టడానికి మోడీ సర్కారు తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదిపాటు జరిగిన రైతు ఉద్యమాన్ని అణచివేసిన తీరు దేశం కళ్లారా చూసింది. చేసేది లేక మోడీ సర్కారు చట్టాలనూ ఉపసం హరించుకుంది. ఆ సందర్భంగా జరిగిన చర్చల్లోనే ఎంఎస్‌పికి చట్ట బద్ధత అంశాన్ని సర్కారు అంగీకరించి కూడా ఎగనామం పెట్టింది. ఈ పదేళ్లల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. సాగు రంగం సంక్షోభంలోకి నెట్టబడ్డాక, వ్యవసాయ దేశమైన భారత్‌లో పేదరికం ఎలా తగ్గుతుందన్నది చ ఎప్పడం లేదు. ఉపాధి హామీకి నిధులు తగ్గించి, సాగులో భారీ యంత్రాలు, డ్రోన్ల వంటి వాటిని ప్రవేశపెట్టాక, కార్పొరేట్, కంపెనీ సేద్యాన్ని విస్తరింపజేశాక మోడీ పలికే రైతు అనే స్తంభానికి అర్థమే లేదు. పదేళ్లనాడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్న బిజెపి హామీ నెరవేరలేదు. ఆ అంశం ప్రస్తావన సైతం తాజా మేనిఫెస్టోలో కనిపించలేదు. స్టార్టప్‌లు, ఈజ్‌ఆఫ్ డూయింబ్ బిజినెస్, మేక్ ఇన్ ఇండియా, గ్లోబల్ మ్యానిఫ్యాక్చర్ హబ్, డిజిటల్ ఇండియా, ఇత్యాది డైలాగులు మాత్రం వల్లె వేశారు. మోడీ జమానాలో పేదల బతుకుల సంగతి చెప్పనవసరం లేదు. అధిక ధరలు వారి ఉసురు తీస్తున్నాయి. నారీశక్తి గుర్తించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. ముద్ర, డ్వాక్రా రుణాల వంటివి నామ్‌కేవాస్తే. మహిళలను లక్షాధికార్లు చేస్తామనడం దగా. పదేళ్లల్లో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. అంబానీ, అదానీ వంటి వారు బాగా లాభం పొందారు. ప్రపంచ కుబేరుల జాబితాలోకి ఇటువంటి వారు ఏటికేడు పెరుతున్నారు. ప్రజలేమో చితికిపోతున్నారు. ప్రైవేట్ చేతుల్లో బుల్లెట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇతర మౌలిక ప్రాజెక్టులు నయాఉదారవాద విధానాల్లో భాగం. వాటినే బిజెపి తన మేనిఫెస్టోలో పుణికిపుచ్చుకుంది. ఉచిత రేషన్, ఉయుష్మాన్ భారత్, మూడు కోట్ల ఇళ్లు, పెట్రోల్ ఛార్జీల తగ్గింపు వంటివి పైపూతలుగానే చూడాలి.. బిజెపి వల్లిస్తున్న 'వికసిత్ భారత్' నినాదం, నాడు వాజ్‌పేయి హయాంలో ఎత్తుకున్న 'ఇండియా వెలిగిపోతోంది'కి ఏమాత్రం తీసిపోదు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చెప్పిందేమిటి..చేసిందేమిటి అన్న వివేచన చేసి ఉండాల్సిందే. కానీ అలా జరగలేదు.

# ఎండల తీవ్రతతో అప్రమత్తం కావాలి

### ఇళ్లవద్దనే పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలి
### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్

విజయవాడ,ఏప్రిల్26: వచ్చేనెల మే 1వ తేదీన ఇళ్ల వద్దనే సామాజిక పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువై వడగాల్పులు వీస్తున్నాయని అందుచేత ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ వల్ల వృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొని, మరణాలు సంభవించటం విచారకరమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విధుల్లో ఉన్న సచివాలయ, రెవిన్యూ సిబ్బందిలతో మే 1న ఇళ్ల వద్దే పెన్షన్లు పంపిణీ చేయించాలన్నారు. సిబ్బంది, నగదు కొరత అనే సాకులు చెప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుంచే తగు చర్యలు చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. కాగా ఎన్డీఏతోనే వైసీపీ కాపురమంటూ మనసులో మర్మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటపెట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. 1200 రోజులుగా విశాఖ ఉక్కు ఉద్యమం జరుగుతున్నా పట్టించుకోని జగన్‌కు ఇవాళ ఉక్కు కార్మికుల ఓట్లు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు నష్టాల్లో ఉందన్న విషయం తెలియదనటం సీఎం పదవికే అవమానమన్నారు. జగన్, చంద్రబాబు. బీజేపీ తానులో ముక్కలేనని.. వైసీపీ, టీడీపీ లలో ఎవరిని గెలిపించినా బీజేపీ కుంపటి ప్రజల నెత్తిన పెట్టడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యానించారు..విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నాయకులకు సీఎం జగన్ పెద్ద ఝలక్ ఇచ్చారు. స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కరించాలని నేతలు కోరగా, ఆయన విచిత్రమైన సమాధానం ఇచ్చారు. 'ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 230-240 కంటే ఎక్కువ సీట్లు రాకూడదని ప్రార్థన చేయండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది' అని జగన్ సెలవిచ్చారు. తద్వారా కేంద్రంలో ఎన్డీయేకే తన మద్దతు ఉంటుందనే విషయాన్ని సూటిగా చెప్పేశారు. గత ఎన్నికల సమయంలో 25 ఎంపీ సీట్లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాను సాధిస్తానని చెప్పిన జగన్, ఆ తర్వాత మాత్రం.. 'దేవుడి దయ మనకు లేదు. కేంద్రంలో బీజేపీకి మన అవసరం లేకుండా పోయింది' అని చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే పాట పాడటం గమనార్హం.

తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన 'ఉక్కు' కార్మికులతో.. 'స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా?' అని చిత్రంగా ప్రశ్నించారు. వాస్తవానికి గత రెండ్రోజులుగా విశాఖ పర్యటనలో ఉన్న ఆయన, స్టీల్‌ఎ÷-లాంటు సమస్యపై గానీ, అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెపై గానీ ఎక్కడా మాట్లాడలేదు. ఎన్నికల సమయం కావడం, స్టీల్‌ఎ÷-లాంటు ఉద్యోగులు, కార్మికులు ఓట్లు కలిపి 50 వేలకుపైగా ఉండడం, ఇప్పుడు వారి సహకారం అవసరం కావడంతో వైసీపీ నాయకులు.....సీఎంతో భేటీకి ఉక్కు సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్ ఇప్పించారు. అన్ని కార్మిక సంఘాలకు చెందిన 20 మంది నాయకులు మంగళవారం ఉదయం ఎండాడలో బస వద్ద జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం పరిష్కరించదగిన సమస్యలనే వారు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదు. వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని నాయకులు కోరగా, వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు. బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెల 80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకా నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికీ సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు రూ.లక్ష కోట్ల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా....జగన్ స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయనీ, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే..ఆ విషయమే తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడడం వారు జీర్ణించుకోలేకపోయారు.

# అన్నదమ్ముల మధ్య తగాదం

### -మరుగుదొడ్డి నిర్మించడానికి స్థలం కావాలంటూ అన్నపై దాడికి దిగిన తమ్ముడు
### -అన్నను విచక్షణ రహితంగా కొట్టి తలపై పగలగొట్టాడు
### -లింగ యాదగిరి పై కేసు నమోదు చేసినట్లు ఎసిఐ శివకుమార్ తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా/సిద్దిపేట ప్రతినిధి (ప్రస్థానం న్యూస్):- మరుగుదొడ్డి నిర్మాణానికి స్థలం ఇవ్వనన్నందుకు అన్నను చితకబాదిన తమ్ముడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం వేలూరు గ్రామంలో చోటుచేసుకుంది. వేలూరు



గ్రామానికి చెందిన లింగ నరసింహులు స్థలాన్ని తమ్ముడు లింగ యాదగిరి మరుగుదొడ్డు నిర్మించడానికి స్థలం కావాలని అడగగా నేను కొన్నటువంటి స్థలాన్ని నీకెందుకు ఇవ్వాలి అని ఇరువురి మధ్య వాగ్వాదం జరిగి గొడవకు దారి తీసింది. మాట మాట పెరిగి గొడవ మరింత పెద్దదై తమ్ముడు యాదగిరి అన్నను కర్రతో విచక్షణ రహితంగా చితకబాది తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన లింగ నరసింహులు రక్తస్రావంతో గౌరారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా తమ్ముడు యాదగిరిపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు ఎస్సై శివకుమార్ తెలిపారు. అనంతరం లింగ నరసింహులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# జహీరాబాద్ పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది.

### కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.
### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్.

కామారెడ్డి ఏప్రిల్ 26. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ధీమ వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బి ఆర్ ఎస్ సీనియర్ నేత. కామారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. మాజీ గ్రంథాల చైర్మన్ ముదిరాజు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ తన అనుచరులు సూర్యం. ని తేష్. నాని. తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని రాబోయే రోజుల్లో పార్లమెంట్ స్థానం జహీరాబాద్ కైవసం చేసుకోవడం కోసం అందరూ ఒక తాటిపై ఉండి కష్టపడాలన్నారు. 10 సంవత్సరాల తర్వాత కెసిఆర్ బస్సు యాత్ర చేపట్టి ప్రజల్లోకి వస్తున్నారు ఇప్పుడు ఆయనకు కన్నీళ్లు తప్ప ఏమి దొరకవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసి 80,000 పుస్తకాలు చదివి లక్ష కోట్ల అవినీతి చేసిన పెద్దమనిషి కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు రోడ్డుపై పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కాకముందే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల్లో ఐదు అమలు చేసిందని. గత ప్రభుత్వం రైతుబంధు రైతుల ఖాతాలో వేయడానికి 10 నెలల సమయం తీసుకుందన్నారు. 64 లక్షల 75 వేల రైతులకు రైతుబంధు వారి అకౌంట్లో వేయడం జరిగిందని. రైతుబంధు ఉంది మొత్తం రైతుల సంఖ్య 69 లక్షలు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయలేదని పార్టీని అప్రతిష్ట పాలు చేసి ఎన్నికలలో లాభపడతామని చూస్తున్నారు

## శాంతికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

### అభివృద్ధిని ఊరూరా చాటాలన్న వేముల



నిజామాబాద్,ఏప్రిల్26: దేశంలో మతం, కులం పేరిట కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ బిజెపిపై ఎమ్మెల్యే వేమల ప్రశాంత రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల పాలనలో బిజెపి దేశానికి రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. పసుపుబోర్డుతో మోసం చేసిన అర్వింద్ మళ్లీ కొత్తగా ఏం చెబుతారని అన్నారు. అతన్‌ఇన నమ్మి మోసపోయిన రైతులు ముందుగా గుర్తించాలన్నారు. కెసిఆర్ చేసిన తెలంగాణ అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిజెపితో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొందరు మతం మీద, కొందరు కులంపేరు మీద చిల్లరమల్లర రాజకీయాలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం అన్ని మతాలను, అన్నీ కులాలను సమాంతరంగా ఆదరించే గొప్ప సంస్కృతి మనదన్నారు. దేశంలో ఎన్నో పెద్ద రాష్ట్రాలున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లు ఎప్పటి నుంచో రాష్ట్రాలుగా ఉన్నాయ్. వాటన్నింటిని అధిగమించి రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దాటిపోయాం అన్నారు. సంపద సృష్టిస్తూ పేదలకు పంచుతూ వచ్చిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇవ్వాళ సాగు, తాగునీటికి కాంగ్రెస్ అపసోపాలు పడుతోందన్నారు. కట్టిన కాళేశ్వరాన్ని కూడా ఉపయోగించుకోలేక పోతున్నదని అన్నారు. గతంలో ఎటువంటి కరెంటు గోసలుండెనో తెలుసు. ఈ రోజు బ్రహ్మాండంగా 24 గంటలు కరెంటు అన్నిరంగాలకు ఇచ్చుకుంటున్నా మంటే అది కెసిఆర్ ఘనత అని అన్నారు. దానిని కూడా కాంగ్రెస్ సక్రమంగా చేపట్టడం లేదన్నారు. ధ్యానం పండించడంలో నెంబర్ వన్ స్థాయికి ఎదుగుతున్నాం అంటే సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. బిఆర్‌ఎస్‌కు తిరుగులేదని..మీరిచ్చే దీవెన, మీరిచ్చే ఆశీస్సులు.. బలంతో మళ్లీ కెసిఆర్ మీకు అండగా ఉండి పోరాడుతారని అన్నారు. దేశానికే తలమానికంగా ఉండేలా రాష్ట్రం ఇప్పుడు అధ్వాన్నంగా తయారు అయ్యిందన్నారు. బిఆర్‌ఎస్ శ్రేణులు పార్టీని విజయ తీరానికి ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. కెసిఆర్ ప్రజా సంక్షేమంపై చర్చ చేయాలన్నారు.

## రేవంత్‌కు పాలన చేతగావడం లేదు

### అవగాహన లేకపోవడంతో నష్టం
### ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26: సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న వినోద్

### మార్నింగ్ వాకర్స్‌తో భేటీ

కరీంనగర్,ఏప్రిల్26: ఎన్నికల ప్రచారంలోకరీంనగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్వినూత్న ప్రచారంతో దూసుకెళ్తున్నారు. పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లు తిరుగుతూ, అందరిని కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. చేసిన అభివృద్ధి పనులు, చేయబోయే కార్యక్రమాలు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు.ఊరువాడ, చేను, చెలక అనే తేడా లేకుండా అన్ని చోట్లకు వెళ్తూ అందరితో మమేకమవుతూ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ప్రచారంలో దూసుకెళు న్నారు. తాజాగా శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. వాకర్లతో మాట్లాడి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నగర అధ్యడు చల్లా హరిశంకర్, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, ఐలేందర్ యాదవ్ నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం, రవి నాయక్, కెమసారం తిరుపతి, జీఎస్ ఆనంద్,గూడెల్లి రాజకుమార్, అంజి యాదవ్ పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757